క్లుప్తంగా

పేదలకు 'డబుల్' ఇళ్లు ఇవ్వాలి



సుభాష్‌నగర్: అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఆయన పార్టీ నేతలతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని అదనపు కలెక్టర్ హామీనిచ్చారని తెలిపారు. నాయకులు కటారి రాములు, నాయక్‌వాడి శ్రీనివాస్, పద్మ, సతీష్ పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడుదాం



జక్రాన్‌పల్లి: దేశంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై ఉద్యమిస్తూ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుదామని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో గురువారం సంఘం ఆర్మూర్ డివిజన్ మహాసభ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. దేశంలో మతాలు, కట్టుబాట్ల పేరుతో మహిళలపై వివక్ష కొనసాగుతుందన్నారు. మహిళల హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాయకులు దాసు, సూర్య శివాజీ, సురేస్‌బాబు, ప్రిన్స్, పద్మ, భారతి, ధనలక్ష్మీ, లక్ష్మీ, దివ్య, అనిత, గున్నవ్వ, వెంకవ్వ, నాగమణి పాల్గొన్నారు.

గోవింద్‌పల్లిలో వైద్యశిబిరం



ధర్పల్లి: మండలంలోని గోవింద్‌పల్లి గ్రామంలో ఇటీవల గ్రామంలో డెంగీ కేసులు నమోదు కావడంతో గురువారం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డెంగీ లక్షణాలు ఉన్నవారికి వైద్యపరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. అనంతరం అధికారులు గ్రామస్తులతో సమావేశం నిర్వహించి పలు జాగ్రత్తలను వివరించారు. ఎంపీడీవో బాలకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ భూలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

తాడెం చెక్‌డ్యాం పరిశీలన



మోపాల్: మండలంలోని తాడెం వద్ద గల చెక్ డ్యామ్‌ను గురువారం నీటిపారుదల శాఖ ఎస్ఈ బద్రినారాయణ, ఈఈ అశోక్ పరిశీలించారు. గతంలో చెక్‌డ్యామ్‌కు బుంగ పడి నీరంతా వృథాగా పోయిన విషయం తెలిసిందే. ఈవిషయమై ఏఈ శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతుల కోసం రూ.14లక్షల వరకు అంచనాలు చేసి నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించనున్నట్లు వారు తెలిపారు. డీఈ బాలరాజు ఉన్నారు.

షరతుల్లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి



సిరికొండ: రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ నాయకుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలోని సొసైటీ ఎదుట గురువారం ఆయన పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సొసైటీ సిబ్బంది నిర్లక్ష్యంతో 132 మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్ రవీందర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. నాయకులు రమేష్, దామోదర్, సాయారెడ్డి, బాబన్న, లింబాద్రి, రమేష్, కిషోర్, బాల్‌రెడ్డి, ఎర్రన్న, గంగమల్లు ఉన్నారు.

తెయూలో ఎల్‌ఎల్‌బీ పరీక్షలు



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ న్యాయ కళాశాలలో గురువారం ఎల్‌ఎల్‌బీ చివరి సంవత్సరం విద్యార్థులకు డ్రాఫింగ్, ప్లీడింగ్, కన్విన్సింగ్ అనే అంశాలపై పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా న్యాయవాది వెంకటేశ్వర్లు, ఇంటర్నల్ విషయ నిపుణులుగా స్రవంతి వ్యవహరించారు. న్యాయ వృత్తిలో కష్టపడితే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బీవోఎస్ చైర్మన్ జెట్లింగ్ ఎల్లోసా పర్యవేక్షణలో నిర్వహించిన విద్యార్థులు, అధ్యాపకులు నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై హర్షం



సిరికొండలో..



మోపాల్‌లో..



నగరంలో సంబురాలు చేసుకుంటున్న మాదిగ రాజకీయ పోరాట సమితి నాయకులు

నిజామాబాద్‌అర్బన్/మోపాల్/సిరికొండ: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో గురువారం నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మాదిగ సంఘాల నాయకులు సంబురాలు నిర్వహించారు. నగరంలో మాదిగ కుల సంఘం నాయకులు, మాదిగ రాజకీయ పోరాట సమితి ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. సిరికొండలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సంబురాలు చేసుకున్నారు. మోపాల్‌లో బీజేపీ నాయకులు ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

మాదిగల కల నెరవేరింది..

నిజామాబాద్‌రూరల్: సుప్రీంకోర్టు మాదిగల వర్గీకరణ బిల్లుకు సానుకూలంగా తీర్పు ఇవ్వడంతో మాదిగల కల నెరవేరిందని, సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నట్లు జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మాదిగ కులంలో ఏ, బీ, సీ, డీ వర్గీకరణ కోసం అనేక మంది రాజకీయాలకు అతీతంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. దానికి ఫలితంగా తీర్పు రావడంఅభినందనీయమన్నారు.



విఠల్‌రావు, జెడ్పీ మాజీ చైర్మన్

తీర్పును ఖండిస్తున్నాం..



నాయుడు రాజు

నిజామాబాద్‌నాగారం: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పును తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు జిల్లా మాల మహానాడు జనరల్ సెక్రెటరీ నాయుడు రాజు అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుప్రీం తీర్పుకు వ్యతిరేకంగా తమ అధ్యక్షుడు చెన్నయ్య ఆదేశాల మేరకు మాలలంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃపరిశీలన చేయాలని రిజర్వేషన్లు పెంచి తమకు కూడా తమిళనాడు తరహాలో దళిత బహుజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తీర్పును స్వాగతిస్తున్నాం..

సుభాష్‌నగర్: ఎస్సీల్లో అత్యంత వెనకబడిన వర్గాల కోసం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, అలాగే పోరాట సమితి నాయకులకు బీజేపీ ఇందూరు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీ వర్గీరణకు పూర్తి మద్దతు తెలిపిన ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురికి ధన్యవాదాలు తెలియజేశారు.



దినేష్ కులాచారి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు

పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి



నిజామాబాద్‌నాగారం: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినందున ప్రస్తుతం లోక్‌సభ సమావేశాల్లో వర్గీకరణ బిల్లుని ప్రవేశపెట్టాలని తెలంగాణ ఎరుకల(గిరిజన) హక్కుల ఐక్య పోరాట సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోనేరు సాయికుమార్ పేర్కొన్నారు. నాందేవ్‌వాడలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను స్వాగతిస్తూ ఎస్సీలకు తక్షణమే అమలు చేస్తామనడంతోపాటు ఎస్టీలకు వర్గీకరణ అమల్లోకి తీసుకురావడన్ని రాష్ట్ర కమిటీ తీర్మానించిందన్నారు. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు కూతాడి ఎల్లయ్య, కోనేరు యాదగిరి తదితరులున్నారు.

ఉద్యమాల ఫలితమే వర్గీకరణ

గత 30 సంవత్సరాల నుంచి వర్గీకరణ కోసం చేసిన ఉద్యమాల ఫలితమే ఈ తీర్పు అని ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు నాంపల్లి తెలిపారు. వినాయక్‌నగర్‌లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీంతో వెనుకబడిన ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. సీఎం స్పందించి వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని ప్రకటించడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు సల్లూరి శ్రీనివాస్, అధ్యక్షురాలు మహేశ్వరి, నగర అధ్యక్షులు రవి, రాములు పాల్గొన్నారు.



సంక్షిప్తం

3 నుంచి తీజ్ ఉత్సవాలు




నిజామాబాద్‌నాగారం: నగరంలో ఈనెల 3నుంచి బంజారాల తీజ్ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో 9రోజుల పాటు ఉత్సవాలు కొనసాగుతాయన్నారు. మాజీ కార్పొరేటర్ చాంగుబాయి, సులోచన, చంద్రకళ, హరికృష్ణ, మోతిలాల్, బిలోజీ, బలరాంనాయక్, ప్రియా, శంకర్‌నాయక్ ఉన్నారు.

ముదక్‌పల్లి కాంప్లెక్స్ సమావేశం

మోపాల్: మండలంలోని ముదక్‌పల్లి కాంప్లెక్స్ ప్రాథమిక పాఠశాలల సమావేశం గురువారం నిర్వహించారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి తీసుకోవాల్సిన విషయాలపై రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులకు వివరించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం వెంకట లక్ష్మీ, రిసోర్స్ పర్సన్స్ గంగాప్రసాద్, దీప, లక్ష్మణ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని చంద్రశేఖర్ కాలనీ బైపాస్ రోడ్డులో గురువారం అన్నభావు సాఠే సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాఠే విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్, నాయకులు భక్తవత్సలం, ఎనగందుల మురళి, శ్రీనివాస్ మాదిగ, తెడ్డు గంగారాం, గంగాధర్, శంకర్,సాయి, కేశావ్, గణేష్ పాల్గొన్నారు.

సాహిత్యం చాలా గొప్పది

నిజామాబాద్‌నాగారం: నిజ జీవితంలో సాహిత్య ప్రక్రియ చాలా గొప్పదని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ అన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌గల సంఘ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సాహిత్యకారులను గౌరవించాలని, ప్రోత్సహకాలు అందించాలని కోరారు. సంఘ ప్రతినిధులు శేఖర్, రంజిత్ ఉన్నారు.

4, 5 తేదీల్లో రాజకీయ శిక్షణ తరగతులు

ఖలీల్‌వాడి: నగరంలోని కొత్తగంజ్ మర్చంట్ అసోసియేషన్ భవనంలో ఈనెల 4, 5 తేదీల్లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రాజకీయ శిక్షణ తరగతులు ఉంటాయని సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, జిల్లా నాయకులు ఓమయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని నాయకులు హాజరై, కార్యక్రమాన్ని విజవంతం చేయాలని వారు కోరారు.

కాచం కృష్ణమూర్తి వర్ధంతి




ఖలీల్‌వాడి: నగరంలో గురువారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, సంఘ నాయకుడు కాచం కృష్ణమూర్తి వర్ధంతి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి సంఘ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘ ప్రతినిధులు ఏశాల గంగాధర్, పెద్ది వెంకట్రాములు, బొర్ర సత్యనారాయణ, లక్ష్మి, గోవర్ధన్, శంకర్, రాజు, రాజేశ్వరి, శీను, వెంకట్రావు పాల్గొన్నారు.

నేడు సీఎం సభకు టీచర్లు

నిజామాబాద్‌అర్బన్: టీచర్ల బదిలీలు, పదోన్నతులు ప్రక్రియ విజయవంతంగా ముగియడంతో నేడు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. ఈసభకు జిల్లా నుంచి 1130 మంది టీచర్లు వెళ్లనుండగా జిల్లా విద్యాశాఖ 22 బస్సులను ఏర్పాటు చేసింది.

పదోన్నతి పొందిన వ్యాయామటీచర్లు రావాలి



నిజామాబాద్‌నాగారం: జిల్లాలో పదోన్నతులు పొందిన వ్యాయామ ఉపాధ్యాయులు అందరు తప్పకుండా హైదరాబాద్ రావాలని జిల్లా పేట అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి కోరారు. గురువారం నగరంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 88మంది పదోన్నతులు పొందిన్నట్లు తెలిపారు. మల్లేష్ గౌడ్, రాజేందర్, వెంకటేశ్వరరావు, రమేష్, గణేష్, అనురాధ, కవిత ఉన్నారు.

గడ్డి మందు పిచికారీ

డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి జీపీ పరిధిలోగల ప్రధాన ప్రాంతాల్లో జీపీ ఆధ్వర్యంలో గురువారం దోమల నివారణ కోసం గడ్డి మందు పిచికారి చేశారు. పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు, బిల్ కలెక్టర్ సంతోష్, సిబ్బంది బాబా, నర్సయ్య పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన ఉపాధ్యాయులు

సిరికొండ: హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నాకు సిరికొండ ప్రభుత్వ ఆదర్శ పాఠశా ఉపాధ్యాయులు తరలివెళ్లారు. పదోన్నతులు కల్పించి బదిలీలు చేపట్టాలని వారు ఇందిరా పార్కు వద్ద ధర్నా చేపట్టారు. అనిల్, సైదులు, రవి, సాయికుమార్, కృష్ణ, అరవింద్ ఉన్నారు.

కాపర్ వైరు, ఆయిల్ చోరీ



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్ పరిధిలో ఉన్న 125 కేవీ ట్రాన్స్‌ఫార్మర్, రెండు 16 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను దుండగులు ధ్వంసం కాపర్ వైరు, ఆయిల్‌ను బుధవారం రాత్రి చోరీ చేశారు. విషయం తెలుసుకున్న విద్యుత్‌శాఖ ఏఈ బాబా శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్ మోహన చారి అక్కడికి చేరుకుని పరిశీలించారు. విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ విషయమై మోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఏఈ తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి నూతన ట్రాన్స్‌ఫార్మర్లను బిగించాలని రైతులు కోరుతున్నారు. లైన్‌మెన్ ఫకీరా, జేఎల్‌ఎం రవీందర్ ఉన్నారు.

ఐదుగురికి హెచ్‌ఎంలుగా పదోన్నతి!

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలోని పదోన్నతుల్లో భాగంగా మిగిలిపోయిన స్థానాలకు బదిలీల ప్రక్రియ జిల్లా విద్యాశాఖ చేపట్టనున్నది. ఇందుకు సంబంధించి గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా జిల్లాలో ఐదుగురిని అర్హులుగా గుర్తించారు. వీరికి పదోన్నతుల ప్రక్రియ త్వరలో చేపట్టనున్నారు.

బాధ్యతల స్వీకరణ



ధర్పల్లి: ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనాథ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన రజియొద్దీన్ బాల్కొండకు బదిలీపై వెళ్లారు. భిక్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ బదిలీపై ధర్పల్లికి వచ్చారు.

టీచర్లు లేక మూత'బడి'



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని బిక్కునాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేక పాఠశాల మూతపడింది. పాఠశాలలో ఉన్న ఇద్దరు టీచర్లలో శ్యామల బదిలీపై వెళ్లగా, అనంతరావు బుధవారం పదవీ విరమణ చేశారు. దీంతో పాఠశాలను మూసేసి.. ఉన్న ఐదుగురు విద్యార్థులను పక్కనున్న రామేశ్వర్‌పూర్ ప్రాథమిక పాఠశాలకు పంపిస్తున్నారు. ఉపాధ్యాయుడిని పాఠశాలకు కేటాయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

డిచ్‌పల్లి సీఐగా తిరుపయ్య

ఖలీల్‌వాడి: డిచ్‌పల్లి సీఐగా తిరుపయ్యను నియమిస్తూ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన కామారెడ్డి స్పెషల్ బ్రాంచ్ సీఐ–2గా పని చేస్తున్నారు. డిచ్‌పల్లి సీఐగా ఉన్న మల్లేష్ ఐజీ ఆఫీస్‌కు అటాచ్ చేశారు. మల్టీజోన్–1 పరిధిలో 13 సీఐలకు బదిలీ జరిగింది.

నగర రోడ్లతో నరకమే!





మహాలక్ష్మి నగర్‌లో గుంతలమయంగా మారిన రోడ్డు.. రైల్వేస్టేషన్ రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

నిజామాబాద్‌నాగారం/సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్: నగరంలోని మహాలక్ష్మి నగర్ సాయి టవర్స్ రోడ్డు వాహనదారులకు నరకాన్ని చూపిస్తోంది. రోడ్డుపై అడుగడున ఓ గుంత ఉండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 20 మీటర్ల రోడ్డులో సుమారు 100కు పైగా గుంతలు ఏర్పడ్డాయి. వర్షాలకు వర్షపునీరు అందులో నిల్వ ఉండటంతో ఆ గతుకుల రోడ్డులో వాహనదారులు, పాదాచారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని అపార్ట్ మెంట్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన రోడ్లపై వర్షపునీరు..

నగరంలో ఇటీవల కురిసిన వర్షానికి ప్రధాన రోడ్లు జలమయంగా మారాయి. కోర్టు చౌరస్తా నుంచి ఎల్లమ్మగుట్ట చౌరస్తా, రైల్వేస్టేషన్ రోడ్డులు వర్షపు నీరు, మురికినీరుతో నిండిపోయింది. దీంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, రోడ్లపై వర్షపునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.



నగరంలోని కోర్టు చౌరస్తా వద్ద..

మొక్కలు నాటి సంరక్షించాలి





నగరంలో మొక్కలు పంపిణీ చేస్తున్న మేయర్ నీతూకిరణ్.. సీతాయిపేటలో..

నిజామాబాద్‌నాగారం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా గురువారం నగరంలోని 11వ డివిజన్ 300 క్వార్టర్స్ కాలనీ ప్రజలకు మేయర్ మొక్కలు పంపిణీ చేశారు. అదనపు కమిషనర్ శంకర్, శోభారాణి పాల్గొన్నారు.

ధర్పల్లి: మండలంలోని సీతాయిపేట్ గ్రామంలో గురువారం గ్రామస్తులకు మొక్కలను ఎంపీడీవో బాలకృష్ణ పంపిణీ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వాడి, హొన్నాజీపేట్ గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

తల్లిపాలు శిశువుకు అమృత తుల్యం



గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న సిబ్బంది

ధర్పల్లి: తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరిత అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు రాణి, గంగామణి ఉన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని మాట్లాడుతూ.. తల్లిపాలే బిడ్డకు ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,900	వెండి (కిలో)	89,000
22 క్యారెట్స్	67,247		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	35	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	75	దోసకాయ	20	40
దొండకాయ	35	50	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	70	100	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	40	60
పాలకూర	60	80	కరివేపాకు	50	70
మెంతికూర	60	80	చామగడ్డ	60	80
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	50	75			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బడ్డీ (తెలుగు) - 1.35, 7.30 అరోన్ (హిందీ)- 4.30, 10.20
స్క్రీన్-2	ఉషా పరిణయం (తెలుగు) - 10.40, కల్కి 2898 2డీ (తెలుగు) - 1.30, రాయన్ (తెలుగు) - 4.50, అలనాటి రామచంద్రుడు (తెలుగు) - 7.40, తిరగబడరసామీ (తెలుగు) - 10.35
స్క్రీన్-3	డెడ్‌పూల్ - 3డీ (తెలుగు) - 1.30, శివంభజే (తెలుగు) - 4.40, 10.40, కల్కి-2898 ఏడీ (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.00, 4.45, 10.30, కల్కి 2898 ఏడీ (3డీ తెలుగు) - 1.00, శివంభజే (తెలుగు) - 7.45
స్క్రీన్-2	శివంభజే (తెలుగు)- 10.50, 4.35, 10.20, బడ్డీ (తెలుగు)- 1.35, 7.20
స్క్రీన్-3	అరోన్ (హిందీ) - 10.20, 7.00, 10.10, విరాజి (తెలుగు) - 1.30, అలనాటి చంద్రుడు (తెలుగు) - 3.50
స్క్రీన్ -4	లారీ (తెలుగు)-10.05, రాయన్ (తెలుగు) - 1.50, తిరగబడరసామీ (తెలుగు) - 5.00, ఉషాపరిణయం (తెలుగు) - 7.35, యావరేజ్ స్టూడెంట్ నాని (తెలుగు) - 10.40
దేవి	రాయన్ (తెలుగు)
నటరాజ్	తిరగబడిరసామీ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)